# పత్తి రైతుపై విత్తన భారం



గజ్వేల్ నియోజకవర్గంలో సాగుచేసిన పత్తి (ఫైల్)

- పత్తి ప్యాకెట్‌పై రూ.11 పెంచిన కేంద్రం
- ఏటా పెరుగుతున్న సాగుఖర్చులు
- ఇబ్బందులు పడుతున్న రైతులు

గజ్వేల్, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులపై భారం మోపింది. గతేడాది ఉన్న పత్తి విత్తనాల ప్యాకెట్ ధరపై అదనంగా ఈ ఏటా రూ.11 పెంచింది. దీంతో జిల్లా వ్యాప్తంగా రైతులపై మరింత భారం పడుతున్నది. కేంద్ర ప్రభుత్వం బీటీ-2 విత్తన ప్యాకెట్ ధరను పెంచుతూ ఇటీవల తీసుకున్న నిర్ణయంతో రైతులపై అదనపు భారాన్ని మోపింది. జిల్లా వ్యాప్తంగా ఏటా రైతులు 1.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారు. ప్రతి యేడు సాగు ఖర్చులు పెరుగుతున్నా రైతులు మాత్రం పత్తి పంటను సాగు చేయడంలో వెనుకంజ వేయకుండా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు.

**రైతులు ఆందోళన**

జిల్లా వ్యాప్తంగా వానాకాలంలో రైతులు 5.50 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేస్తారు. అందులో ప్రధానంగా పత్తిని సుమారు 1.50లక్షల ఎకరాల్లో సాగు చేస్తారు. ఏటా పత్తి విత్తనాల ప్యాకెట్‌పై ధర పెరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటా పెరుగుతున్న సాగు ఖర్చులతో రైతులు పంటలను సాగు చేయడం భారంగా మారుతుందని ఆవేదన చెందుతున్నారు. విత్తన కంపెనీలు ప్రతి ఏడాదికోసారి ధరలను పెంచుకుంటూ పోవడంతో రైతులపై భారం పడుతున్నది. బీటీ పత్తి విత్తనాల ధర గత ఆరేండ్లుగా పెరుగుతూనే ఉన్నది. 2019లో రూ.710 ఉండగా 2020లో రూ.730కి చేరింది. 2021లో పత్తి విత్తనాల ప్యాకెట్ ధర రూ.767 ఉండగా 2022లో రూ.810కి చేరింది. 2023లో రూ.853కు పెంచారు. ప్రస్తుతం 2024లో మాత్రం ప్రతి ప్యాకెట్‌పై రూ.11 పెంచడంతో రూ.864కు చేరింది. జిల్లా వ్యాప్తంగా వానాకాలంలో 1.50లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి ఎకరాకు రెండు నుంచి మూడు బీటీపత్తి విత్తన ప్యాకెట్లను రైతులు వాడుతారు. ఈ లెక్కన జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల వరకు బీటీ పత్తి విత్తనాల ప్యాకెట్లు అవసరం ఉంటాయి. అయితే ప్రతి ప్యాకెట్‌పై రూ.11 అదనపు భారంతో జిల్లా వ్యాప్తంగా రైతులపై లక్షల్లో అదనపు భారం పడనున్నది. వీటికి తోడు పెరుగుతున్న చమురు ధరలతో ఏటా దున్నకం ధరలు కూడా పెరుగుతున్నాయి. అటు విత్తనాలు, ఇటు సాగు ఖర్చులు పెరుగుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు అధికమవుతుండడంతో రైతులు పండించిన పంటను విక్రయించే సమయంలో మాత్రం గిట్టుబాటు ధర లేక తీవ్ర నిరాశలో ఉంటున్నారు. పెరుగుతున్న సాగు, విత్తన ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచాలని రైతులు కోరుతున్నారు.

# ముగిసిన నాచగిరి బ్రహ్మోత్సవాలు



నాచగిరిక్షేత్రంలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



శతఘటాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

వర్గల్, ఏప్రిల్ 9: నాచగిరిక్షేత్రంలో కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఉదయం శతఘటాభిషేకంతో ముగిశాయి.ఆలయ ప్రధానాచార్యులు శ్రీకృష్ణామాచార్యుల ఆధ్వర్యంలో వేదపండితులు 108 కలశములతో దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించారు. జంటనగరాల నుంచే కాకుండా ఆయా జిల్లాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ప్రత్యేక పూజలు , మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో క్యూలో నిలబడి దేవతామూర్తులను దర్శించుకున్నారు. సాయంత్రం ప్రముఖ వేదపండితులచే క్రోధినామ సంవత్సర పంచాంగశ్రవనం నిర్వహించారు.గజ్వేల్ కోర్టు జడ్జి ప్రియాంకతోపాటు పలువురు ప్రముఖులు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.ఆలయ ఈవో అన్నపూర్ణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకస్వాములు, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్, పాండు, నరేందర్‌గౌడ్, విజయ్, రవి పాల్గొన్నారు.



ఆకారం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన పూజలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాగౌడ్, బీఆర్ఎస్ నేతలు రాజమౌళి, సతీశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, భూషణం, గణేశ్ ఉన్నారు. –దుబ్బాక, ఏప్రిల్ 9



చేర్యాల: సామూహికంగా ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

# తీపి చేదు కలయిక జీవితం

జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఉగాది పండుగను ఆనందోత్సాహాలతో మంగళవారం జరుపుకొన్నారు. ఇండ్లు,ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మికతతో పాటు మానవ జీవితంలో జరిగే ఘట్టాలను స్ఫురింపజేసే ప్రాముఖ్యతనూ తెలియజేసే పచ్చడి ఈ పండుగ ప్రాధాన్యత. ఆయా గ్రామాల్లో సాయంత్రం దేవాలయాల వద్ద పురోహితులు పంచాంగ పఠనం చేశారు.
– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఏప్రిల్ 9



మద్దూరు: గాగిళ్లాపూర్‌లో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకులు



హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్ హనుమాన్ ఆలయంలో పంచాగ శ్రవణంలో పాల్గొన్న చైర్‌పర్సన్ రజిత తదితరులు



కోహెడ: రాంచంద్రాపూర్‌లో పంచాంగ పఠనం చేస్తున్న పూజారి రామాచారి



సిద్దిపేట కమాన్ : గాడిచర్లపల్లి హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం వింటున్న ప్రజలు



మిరుదొడ్డిలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితుడు వితాల రాజపున్నయ్యశర్మ



సిద్దిపేట టౌన్: వేంకటేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ పఠనం వినిపిస్తున్న వేద పండితుడు



బెజ్జంకి: బెజ్జంకిలో పంచాంగం చెప్పుతున్న పురోహితులు



దుబ్బాక: దుబ్బాక వైశ్యభవన్‌లో పంచాంగ శ్రావణం



ధూళిమిట్ట: జాలపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

## కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



దుబ్బాక: బీఆర్ఎస్ అధినేతకు జ్ఞాపిక అందజేస్తున్న దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు

రాయపోల్, ఏప్రిల్ 9 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో దౌల్తాబాద్ జడ్పీటీసీ దంపతులు రణం జ్యోతి శ్రీనివాస్‌గౌడ్, రాయపోల్ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి కలిసి ఉగాది శుభాకాంక్షలను తెలిపారు.మరోవైపు దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి దంపతులు, పార్టీ దుబ్బాక నియోజకవర్గ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను స్వయంగా కలిసి శుభాకాంక్షలు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.



గులాబీ అధినేత కేసీఆర్‌తో దౌల్తాబాద్ జడ్పీటీసీ రణం జ్యోతి



కేసీఆర్‌తో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రణం శ్రీనివాస్‌గౌడ్



కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న రాయపోల్ జడ్పీటీసీ యాదగిరి



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి దంపతులు

## గులాబీ దళ పతిని కలిసిన చింతమడక వాసులు



సిద్దిపేటరూరల్, ఏప్రిల్ 9: సిద్దిపేట రూరల్ మండలంలోని కేసీఆర్ స్వగ్రామం చింతమడక మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు గులాబీ దళపతి కేసీఆర్‌ను ఎర్రవల్లిలో మంగళవారం కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో చింతమడక తాజా సర్పంచ్ హంసకేతన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కనకయ్య, బీఆర్ఎస్ సిద్దిపేట రూరల్ మండల ఉపాధ్యక్షుడు మహేశ్, అంకంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా నాయకుడు వాసారు తిరుపతి ఉన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



ల్లారెడ్డిపేటలో ముస్లింలకు పండ్లు తినిపిస్తున్న ఎంపీటీసీ వేల్పుల స్వామిముదిరాజ్

తొగుట, ఏప్రిల్ 9: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఎంపీటీసీ వేల్పుల స్వామి ముదిరాజ్ అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపేటలో సోమవారం రాత్రి ఎంపీటీసీ స్వామి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించి దీక్ష విరమించారు కార్యక్రమంలో మైనార్టీ కమిటీ అధ్యక్షుడు సైఫొద్దీన్,ఇస్మాయిల్,యాకూబ్, ఆరిఫ్, గౌస్, అక్బర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, బూత్ అధ్యక్షుడు భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు ఎల్లాగౌడ్, ప్రవీణ్, సోషల్ మీడియా నాయకుడు బాలరాజు పాల్గొన్నారు

## విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత

సిద్దిపేట, ఏప్రిల్ 9: సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్ పల్లిరెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్లు అందజేసినట్లు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ వికాస్ తెలిపారు. సీఎస్ఆర్ యాక్టివిటీస్,రూరల్ పబ్లిసిటీలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 624 మంది విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్లు అందజేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ హెడ్ వైవి రాఘవ, సంజయ్, బ్యాంక్ చీఫ్ మేనేజర్స్ ప్రదీప్, గోపి, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్ల పరిశీలన



ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు

సిద్దిపేట, ఏప్రిల్ 9: రంజాన్ పండుగను పురస్కరించుకొని సిద్దిపేట తంజిమ్ ఉల్ మసాజిద్ కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు మంగళవారం పట్టణంలోని ఈద్గా మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. ప్రార్థనలు చేసే ముస్లింలకు ఎండ తగులకుండా చలువ పందిళ్లు, కూలర్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. తంజిమ్ అధ్యక్షుడు జియావుద్దీన్ ఆసిఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మృతి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 9 : పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతెలో చోటు చేసుకుంది. భూంపల్లి ఎస్సై రవికాంతారావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోధనం రంగవ్వ (63) కొన్ని రోజులుగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతుంది. ఈ నెల 8న పురుగుల మందు తాగింది. వెంటనే బాధితురాలిని సిద్దిపేట ఏరియా దవాఖానకు తరలించారు. వైద్యులు రంగవ్వకు మెరుగైన వైద్యం అందించాలని హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు రిఫర్ చేశారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు బోధనం నరేశ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు సన్నాహక సమావేశం

చేర్యాల, ఏప్రిల్ 9 : జనగామ జిల్లా కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జనగామ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం జరుగనుంది. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశానికి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలకు చెందిన నాయకులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని పార్టీ వర్గాలు కోరాయి.భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం హాజరుకానున్న సమావేశానికి ఆయా మండలాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ రైతు కోఆర్డినేటర్లు, గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

**సమావేశాన్ని జయప్రదం చేయాలి**

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 9: జనగామ నియోజకవర్గ కేంద్రంలోని ఉషోదయ ఫంక్షన్ హాల్‌లో నేడు జరిగే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలశాఖల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సమావేశానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 9 : పట్టణంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు వస్తే సంబంధిత సిబ్బందిని సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరాకు సంబంధించి కంట్రోల్ రూమ్, మున్సిపల్ ఏఈ సెల్: 73373 12136, వాటర్ సప్లై విభాగానికి చెందిన బూరుగు రవి, బండ అనిల్‌కు చెందిన సెల్: 99894 69957, 995 99 38110 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

**దుబ్బాకలో...**

దుబ్బాక టౌన్, ఏప్రిల్ 9 : దుబ్బాక మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ రమేశ్‌కుమార్ తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్యలు ఏర్పకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్,నీటి సరఫరా విభాగం అధికారులను అప్రమత్తం చేశామన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ సెల్: 98853 30168, సీవో రాజయ్య సెల్: 98855 48611, ఏఈఈ పృథ్వీరాజ్ సెల్: 770 2900570 లో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఇంటికే రాములోరి తలంబ్రాలు

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 9 : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజా రవాణా ఆర్టీసీ కార్గో బస్సు సర్వీసుల ద్వారా భద్రాచలం సీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవ తలంబ్రాలను ఇంటి వద్దకే అందజేయనున్నామని సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి చెప్పారు. భద్రాచల కల్యాణం మహోత్సవ తలంబ్రాలు కావాలనుకునే భక్తులకు కేవలం రూ. 151 చెల్లిస్తే కార్గో ద్వారా ఇంటికే తలంబ్రాలను పంపిస్తామన్నారు. ఈనెల 18 వరకు అవకాశం కల్పించామన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

తొగుట, ఏప్రిల్ 9 : పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. మండల కేంద్రమైన తొగుటలో విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. తొగుట ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. టౌన్‌కు చెందిన చింత చిన్న నర్సింహులు (42) కుటుంబ సభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం నల్లాలు విడిచే సమయంలో గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. మద్యం మత్తులో ఉన్న అతడు పండుగ రోజు కరెంట్ బంద్ చేశారు తాగు నీళ్లు ఎలా పట్టుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లాడు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్‌చేస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.